
సూర్యదేవర
రామ్ మోహన రావు
మనమంటే ఇష్టపడని అమ్మాయైన,
అబ్బాయైన మనల్ని ప్రేమించేలా
చేయగల రహస్యయోగం
వశీకరణం పై మొట్టమొదటి నవల
వశీకరణ యజ్ఞం

తెలుగులో అత్యంత ఎక్కువ సోషల్ నవలలు రాసి రికార్డ్ సృష్టించి
100 వ నవలకు చేరువవుతున్న మీ అభిమాన రచయిత
**The Number One Best Selling Author**


## సూర్యదేవర రామ్మోహనరావు


# వశీకరణ యజ్ఞం


మధుప్రియ పబ్లికేషన్స్
మాచవరం • విజయవాడ - 520 004

**VASIKARANA YAGNAM**

By

**SURYADEVARA RAM MOHANA RAO**
Sri Venkata Anantha Sai Nilayam
Flat No.63, Road No.71
Navanirman Colony, Jubilee Hills
Hyderabad - 500 096
E-mail : suryadevaranovelist@gmail.com
www.suryadevararammohanrao.com
www.suryadevaranovelist.com.

Published by:
**MADHU PRIYA PUBLICATIONS**
Machavaram, Vijayawada - 520 004
Phone : 9441194605

Edition : **2015**

Price :
**Rs. 120-00**

Cover Design :
**DURGA RAO**

Printers :
**SRI CHAITANYA OFFSET PRINTERS**
Vijayawada-2

# వశీకరణ యజ్ఞం

సరిగ్గా 2,364 సంవత్సరాల క్రితం.. అంటే క్రీస్తుపూర్వం 355వ సంవత్సరం.. వసంతకాలంలో ఓ అమావస్య రాత్రి... మగధరాజ్యం నిశీధిని దుప్పటిగా చేసుకొని... నిశ్శబ్దాన్ని కౌగలించుకొని మత్తుగా నిద్రపోతోంది.

రాజధాని పాటలీపుత్రం మీద మబ్బులు క్రమంగా కమ్ముకుంటున్నాయి, అగ్రసేనాధిపతి ఉగ్రసేనుడి రహస్య సమావేశమందిరములో ఆముదపు దీపాలు గాలికి రెపరెపలాడుతూ ఉన్నాయి.

అక్కడ ముగ్గురు వ్యక్తులు సమావేశమై ఉన్నారు. వారిలో ఒకరు ఉగ్రసేనుడు. అతడిముందు ముక్కాలిపీటమీద నిండుగా బంగారు నాణాలతో రెండు సంచులున్నాయి. ఎదురుగా, వినయంగా నిలబడున్నారు ఇద్దరు ఆస్థానవైద్యులు. ఆయుర్వేదంలో ధన్వంతరి అంతటి వారిగా పేరు పొందినవారు.

ఇంత రాత్రి సమయాన తమను పిలిపించిన కారణం తెలియక కలవరపడుతున్నారు వాళ్ళు. వారి అంతరంగం చదివినట్టుగా గుంభనగా నవ్వాడు ఉగ్రసేనుడు.

"మీరు ఉపకారం చేస్తే మాకు అత్యంత ఆప్తులౌతారు. ఈ బంగారు కాసులు మీవి. అంతేకాదు, పని పూర్తిచేస్తే చెరో పదిగ్రామాలు ఈనాంగా రాసిస్తాం" అన్నాడు.

వైద్యులిద్దరూ ముఖముఖాలు చూసుకున్నారు. ఇంత భారీ మొత్తం ఇవ్వజూపుతున్నాడంటే ఆయన కోరే ఉపకారం ఖచ్చితంగా ఎవరికో అపకారం అయి ఉంటుంది. రాజద్రోహం చేయమంటాడా! రాజవైద్యులైన తమనుంచి ఏమాసిస్తున్నాడు? ఆందోళన అణచుకొని ధైర్యం తెచ్చుకుంటూ– "అది ఎలాంటి ఉపకారం సేనాపతీ?" అని. ఆసక్తిగా అతడిని అడిగాడు వైద్యుడు.

"మాకోసం మీ వైద్యవృత్తికి ద్రోహం చేయాలి. మేము కోరే ఉపకారం ఖచ్చితంగా మంచిపని మాత్రం కాదు. చెప్పింది చేస్తే మీ ధన మాన ప్రాణాలకు భరోసా... భూరిఈనాంలు మీ సొంతం అవుతాయి.

మాతో చేయి కలిపితే ఈ బంగారాన్ని ఇప్పుడే మీరు తీసుకుపోవచ్చు. ఏంచేయాలో తర్వాత చెప్తాం. వద్దనుకుంటే మీరు వెళ్ళిపోవచ్చు" నర్మగర్భంగా తన మనోగతం వివరించాడు ఉగ్రసేనుడు.

పరిస్థితి రాజవైద్యులకు అర్ధమయిపోయింది.

రాజకుటుంబం మీద ఏదో పెద్ద కుట్రకు పథకరచన జరుగుతోంది. తమ పరిస్థితి చూస్తే ముందు నుయ్యి వెనుక గొయ్యిలా ఉంది. మాట కాదని వెళ్ళిపోతే ఉగ్రసేనుడు తమని బతకనివ్వడు. చెయ్యి కలపాలంటే రాజద్రోహానికి మనసు అంగీకరించదు.

స్వార్ధమా... నిస్వార్ధమా... రాజభక్తా... ప్రాణరక్షా...

వృత్తిధర్మమా... వృత్తిద్రోహమా...

అంతర్మథనంతో గింజుకున్నారు వైద్యులు.

అక్కడ ఎక్కువసేపు మౌనంగా ఉన్నా ప్రమాదమని వారికి తెలుసు చివరకు స్వార్ధం జయించింది. రాజభక్తి తుడిచి పెట్టుకుపోయింది.

వృత్తి ద్రోహానికి సిద్ధపడి ధనపు సంచుల్ని తీసుకొని వెళ్ళిపోయారు రాజవైద్యులు. తాము తీసుకున్న నిర్ణయం మగధచరిత్ర గతినే మార్చనుందని వారికి తెలీదు.

మగధదేశాధీశుడు మహానందుడు. ఆయనకు సంతానం లేదు. పట్టపురాణి గతించింది. ఆ రాజ్యానికి వారసుల అవసరం ఉంది. సంతానం కోసం తన సామంత రాజైన పిప్పల వనప్రభువు కూతురు సునందను రెండో వివాహం చేసుకున్నాడు మహానందుడు. ఆమె మూలంగా అతనికి ఇద్దరు కొడుకులు కలిగారు.

ఇది ఇలా ఉండగా మహానందుడికి క్షురకర్మ చేసే క్షురకుడి పేరు ఉగ్రసేనుడు. అతను యువకుడు, అందగాడు. అతనికి ఉగ్రసేనుడనే క్షత్రియనామం రావడానికి కారణం అతని తండ్రి సుక్షత్రియుడు. అతని వలన, క్షురకజాతి శూద్ర స్త్రీకి పుట్టినవాడతను. తండ్రి గతంగా క్షత్రియవిద్యలన్నీ నేర్చుకున్న మహావీరుడతను.

కానీ క్షత్రియ కులం నుండి వెలివేయబడినవాళ్ళు కాబట్టి, మాతృవంశానుగతంగా వస్తున్న క్షురకవృత్తినే జీవనాధారంగా ఎంచుకొని ప్రభువులకు క్షురకర్మ చేసేవాడు.

అతడి వివరాలు తెలుసుకున్న మహానందుడు మనిషి యొక్క ఔన్నత్యానికి కులం ఏమాత్రం అడ్డంకి గాకూడదనే విశాలహృదయంతో ఉగ్రసేనుడ్ని సైన్యంలోకి తీసుకున్నాడు. అనతికాలంలోనే ప్రభువును మెప్పించి, అతడు సర్వసైన్యాధిపతి అయ్యాడు.

ఈ లోపల మంచి వయసులో ఉన్న మహారాణి సునంద కన్ను యువకుడైన ఉగ్రసేనుడిమీద పడింది. కొద్దిరోజులకే ఆ విషయాన్ని ఉగ్రసేనుడు గ్రహించాడు. ముందు సందేహించాడు, తరువాత సంకోచానికి లోనయ్యాడు. మహారాణి సునంద గొప్ప అందగత్తె.

ఒక సామంత రాజుకి కూతురు. మరో మహారాజుకి భార్య. ఆమె కళ్ళు కోటి తేనెతుట్టెల్లోని తేనెతాగి నట్లుంటాయి. శృంగారం కోసం పరితపిస్తున్నట్టుండే ఆమె కదలికలు, మాటలు, చూపులు, ఉగ్రసేనుడ్ని ఉలికి పాటుకు లోను చేశాయి. క్షురకర్మ చేసే తనని, సర్వసేనాధిపతిని చేసిన మహారాజు మహానందుడు కళ్ళ ముందు నిలిచాడు. ముందుకు అడుగేస్తే రాజద్రోహం, విశ్వాసఘాతుకత్వం...

తనమీద ఎంతో నమ్మకం ఉంచి, ఏ ఒక్క మగపురుగుని లోపలికి రానివ్వని అంతఃపురంలోకి సైతం తనకు మాత్రమే ప్రవేశ అనుమతి కల్పించారు.

రాచకార్యాలు, అంతర్గత, బహిర్గత భద్రతా విషయాలు, గూఢచారుల కార్యకలాపాల్ని పర్యవేక్షించడం లాంటివి రాజుగారితో చర్చించేందుకు తరచూ అంతఃపురానికి వచ్చేవాడు. వచ్చిన ప్రతిసారి మహారాజు, మహారాణి సునంద మందిరంలోనే దర్శనమిచ్చేవారు.

మహారాజుకి ఎదురుగా, తను నిలబడి ఉంటే, మహారాజు వెనుక వయ్యారంగా నిలబడో, పట్టుపరుపులమీద శృంగారనాయికలాగా వాలిపోయో ఉండేది సునంద. ఆమె చూపుల్ని భరించడం చాలా కష్టమయ్యేది ఉగ్రసేనుడికి. తన మన్మథసామ్రాజ్యాన్ని జయించమని సవాల్ చేసే ఆమె చేష్టలు ఉగ్రసేనుడి ఏకాగ్రతని చెల్లా చెదురు చేసేవి.

ఆమె చేసే ఏ సంజ్ఞ... ఏ కదలిక మహారాజుకి తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఉగ్రసేనుడు అక్కడున్నంత వరకు మహారాజు ఉగ్రసేనుడివైపు చూస్తూ మాట్లాడేవారు. వెనుక తన భార్య చేసే కవ్వింపులు... తుళ్ళింతలు మహారాజుకి తెలిసే అవకాశం లేదు. దాన్నే మహారాణి సునంద అవకాశంగా తీసుకునేది.

ఒక్కోరోజు తను అంతఃపురానికి వచ్చేసరికి మహారాజు అంతఃపుర సమావేశమందిరంలోకి వచ్చుండేవారు కాదు. వెనుక గదుల్లో ఎక్కడో విశ్రాంతి తీసుకుంటుండేవారు. అప్పుడు కొంత సమయం మహారాజు ఆగమనం కోసం తను నిరీక్షించక తప్పేది కాదు. దాన్ని మరో అవకాశంగా తీసుకునేది మహారాణి సునంద.

తన ఒంపుసొంపుల్ని అత్యంత శృంగార నైపుణ్యంతో ప్రదర్శించేది. ఆమె అద్భుత సౌందర్యం ఉగ్రసేనుడ్ని ఉక్కిరిబిక్కిరి చేసేది. క్షణకాలం ఉగ్రసేనుడి హృదయం ఆనందపరవశంతో నాట్యమాడేది.

దేవతా వస్త్రాలతో పట్టుపానుపుపై తనకు అతి చేరువుగా ఉండే సునంద దేహం అద్భుతమైన తేజస్సుతో, వింతైన శోభతో ఉగ్రసేనుడ్ని ఉన్మత్తుడ్ని చేసేది.

ఆమె పొడవైన నల్లని కురులు యమునా నది అలల్లా, పట్టుకుచ్చుల్లా మృదువుగా ఉండేవి.

ఆమె కనుబొమలు వంచిన విలుకత్తులా, నయనాలు నయగారాలు పోతూ ఉగ్రసేనుడి హృదయంలోకి తమకంతో తొంగిచూస్తునట్లుండేవి.

ఆమె చూపు లేత నేరేడు వర్ణంలో, అడవి మల్లెలను తలపింపజేసేవి. సాగరజలంలో తడిసి ముద్దయిన శంఖువులా ఉండేది ఆమె నునుపైన మెడ...

భుజాలక్రింద అతి మృదువు శరీరం, ఆమెలోని సున్నితత్వాన్ని ప్రస్ఫుటంగా తెలియజేసేది.

నడుము ఒంపులో దాగివున్న నాభి లోతు ఎంత వుందో తెలీని అగాధంలా ఉండేది. చేయివేస్తే జారిపోయే నునుపుదనంతో ఆమె ఊరువులు ఆమె అందాల్ని మరింత ద్విగుణీకృతం చేసేవి.

పిరుదుల జోడు కొండల్లా ఉన్నతంగా ఉండేవి. ఆమె అంతరంగ స్వర్గద్వార ప్రదేశం మరింత అందంగా, మంచుకు విరిసిన పుష్పంలా ఉండేది.

దానిపై పర్చుకున్న లేలేత బంగారు తీగలు, తడిచిన గడ్డిపోచల్లా మెరుస్తూ స్వర్గద్వారానికే శోభను తెచ్చేవి.

ప్రకృతి అందమంతా ఆమెలోనే దాగివుందనిపించేది. దేవతా వస్త్రాలు కావడంతో ఆమె అందమైన శరీరంలోని ప్రతి భాగాన్ని స్పష్టంగా చూడగలిగే వాడతను.

మహారాజుగారు వచ్చేస్తున్నారని తెలియగానే దేవతా వస్త్రాలపై చిక్కటి పట్టువస్త్రాల్ని నిండుగా కప్పుకునేది. రాజుగారు ఉగ్రసేనుడితో మాట్లాడటం ప్రారంభించగానే, పల్చటి తెరలచాటుకు చేరుకుని నగ్నంగా తయారైపోయి, తన ఒంపుసొంపుల్ని ఉత్తేజకరంగా కదిలిస్తూ రెచ్చగొట్టేది. ఉగ్రసేనుడిలోని నిగ్రహం సడలిపోసాగింది.

దేశభక్తి... రాజద్రోహం...

లాంటివి మనసులోంచి అదృశ్యమైపోయి, ఆ స్థానంలో కాంక్ష, మోహం చోటు చేసుకోసాగాయి.

ఓ రోజు మహారాజుకి అస్వస్థతగా ఉండటంతో ఆ రోజు లోపల గదుల్లోనే ఉండిపోయారు.

వెనుదిరిగి పోవాలా...?

సునంద సౌందర్యాన్ని సొంతం చేసుకోవాలా అని ఆలోచించే లోపల... సునంద సుడిగాలిలా వచ్చి ఉగ్రసేనుడ్ని బలంగా అల్లుకుపోయింది.

అప్పటికే తన అంతఃపుర మందిరంలోని పరిచారికల్ని, రక్షకభటుల్ని బంగారు నాణేలు బహుమతిగా ఇచ్చి తన వాళ్ళుగా మార్చుకుంది సునంద.

అందుకే ఆ రోజు... ఆ సమయంలో ఎవ్వరూ ఆ పరిసరాల దరిదాపులలో లేరు.

ఉగ్రసేనుడు ఇక ఏమాత్రం నిగ్రహించుకోలేకపోయాడు. ఆమెను తన కౌగిలిలో బంధించి...

"సుందరీ సునంద... ప్రపంచంలోని సౌందర్యమంతా నీలోనే దాచుకున్నట్లున్నావు... ఈ సౌందర్యం ఇలా నా బాహువుల్లో ఒదిగిపోవడం నిజంగా నా అదృష్టమే. ఇంత కాలం శతృరాజ్యాల్ని జయించడం, అంతర్గత, బహిర్గత శత్రువుల్ని అంతమొందించడం, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవడంలోనే నాకు కాలం గడిచిపోయేది.

పురుషుడు జయించాల్సిన మరో ప్రపంచం కూడా ఒకటి ఉందని నీ అందాన్ని చూశాకే నాకు అవగతమైంది" ఆమె పిరుదుల్ని, ఊరువుల్ని, గుండెల సోయగాన్ని తడుముతూ అన్నాడు ఉగ్రసేనుడు.

"నిజంగానా! అయినా నీ శౌర్యం ముందు నా అందం ఏపాటిది? ఎంతటి అందమైనా నీ శౌర్యం ముందు తల ఒగ్గాల్సిందే. అంతటి ధీరుడివి నువ్వు... అందుకే నన్ను, నా అందాలను నీకు అర్పిస్తున్నాను.

నీ బాహువుల్లో బిగియారా కౌగిలించుకో... నన్ను నీ దాన్ని చేసుకో... శౌర్యంతో ఉట్టిపడుతున్న నీ మగసిరితో నాకు వెచ్చని సుఖాన్ని ప్రసాదించు" అంటూ సునంద అతని రహస్య ప్రదేశాలన్నింటినీ సృజిస్తూ శృంగార యుద్ధానికి సమాయత్తం చేయసాగింది. అంతే తుఫానులా మారిపోయాడు ఉగ్రసేనుడు.

"నా రాజా! అబ్బ... ఏమి హాయి... నా జన్మజన్మల విరహాన్ని కరిగించేస్తున్నావు. మరో జన్మకు కూడా నువ్వే నారాజు. అద్భుతమైన సుఖం... ఇలాగే నా ప్రాణం పోయినా నేను బాధపడను. ఇంకా ఇంకా..." నగ్నంగా కళ్ళు మూసుకుని ఉగ్రసేనుడ్ని మరింత గట్టిగా తనకేసి హత్తుకుంటూ కలవరిస్తోంది... పలవరిస్తోంది సునంద.

ఉగ్రసేనుడి వేగానికి ఆమె శరీరం మొత్తం కంపించి పోయింది. ఆమె నుదురు స్వేదంతో నిండిపోయింది. అంతటి అమరసుఖాన్ని తాళలేక ఆమె నోటివెంట సన్నటి మూలుగులు వెలువడి, ఆమె చేతి, కాళ్ళవేళ్ళు వంకర్లు తిరిగి పోయాయి, నడుం నాట్యమాడింది.

సుదీర్ఘకాలం తరువాత ఇద్దరూ సేద తీరారు.

స్వంతం చేసుకున్న అమరసుఖం వారిని పిచ్చివాళ్ళను చేసింది. ఇక తరువాత తరచూ మహారాజుకు తెలీకుండా అమరసుఖాలను అనుభవించసాగారు వాళ్ళిద్దరూ...

కొంతకాలానికి ఆ ఇద్దరూ వదలి ఒకరు ఉండలేని స్థితికి వెళ్ళారు. ఆ స్థితిలో వాళ్ళిద్దరూ ఏమి చేయటానికైనా, ఎంతకు తెగించడానికైన సిద్ధపడ్డారు.

ఆ సుఖం వాళ్ళకి శాశ్వతంగా కావాలి... దానికెవరూ అడ్డు రాకూడదు. అడ్డు రాకూడదంటే ఆ అక్రమ సంబంధాన్ని సక్రమసంబంధంగా మార్చుకోవాలి.

మరీ ముఖ్యంగా ఉగ్రసేనుడితో ప్రతిరోజూ శృంగారం కావాలి సునందకు. అది లేకపోతే పిచ్చిదైపోయే స్థితికి వచ్చింది. ఆమెకిప్పుడు భర్త, పిల్లలు అక్కర్లేదు.

అనుక్షణం ఉగ్రసేనుడ్ని స్మరించుకునేది... అతని కోసం అనుక్షణం ఎదురుచూసేది.

మహారాణి ఎప్పుడైతే తన గుప్పిట్లోకి వచ్చిందో ఆ మరుక్షణమే ఉగ్రసేనుడి కన్ను మగధ రాజ్యంమీద పడింది. అన్నం పెట్టిన చేతినే కరవటానికి సిద్ధపడ్డాడు.

రాజవైద్యుల్ని ప్రలోభపెట్టి తనవైపు తిప్పుకున్నాడు. అపర ధన్వంతరీలని పేరుగాంచిన ఆస్థాన రాజవైద్యులు రాజద్రోహానికి సిద్ధపడ్డారు. పవిత్రమయిన ఆయుర్వేదం వీరి విషయంలో దురుపయోగమైంది.

దీని ఫలితం–

ఆడుతూ, పాడుతూ తిరిగే రాకుమారులు ఇద్దరూ అంతు చిక్కని వ్యాధితో మరణించారు. కథ మళ్ళీ మొదటకు వచ్చింది. రాజ్యానికి వారసులు లేకుండా పోయారు.

బిడ్డలు పోయిన దిగులుతో ఉన్న మహారాజుకు మనశ్శాంతికి, ఆరోగ్యం కోసం అంటూ ఆస్థాన వైద్యులు కొన్ని మందులు తినిపించారు. అవి తిన్న తర్వాత రాజుగారి ఒంటిమీద కొన్ని బొబ్బలు లేచాయి. క్రమక్రమంగా పుండ్లు పడి, చీము కారడం జరిగింది.

రాజుగారికి మహావ్యాధి (కుష్ఠు) సోకిందని ప్రచారం చేశారు రాజవైద్యులు. ఇది సాకుగా చేసి, మహారాజును రాచనగరుకు దూరంగా తరలించి, ఆయన్ని గృహ నిర్బంధంలో ఉంచి ఎవరూ అటు పోకుండా శాసించాడు ఉగ్రసేనుడు.

ఆ తర్వాత వారసులు లేకుంటే రాజ్యం అరాచకమౌతుందని ప్రజలందరినీ నమ్మించి, రాణి సునందను తాను పెళ్ళి చేసుకున్నాడు ఉగ్రసేనుడు.

ఆమె భర్తగా సింహాసనం అధిష్టించే అర్హత సాధించుకున్నాడు. ఉగ్రసేనుడే తన పేరును మహాపద్మనందుడిగా మార్చుకొని మగధ సింహాసనం అధిష్టించాడు. ఒక్క బొట్టు నెత్తురుచుక్క రాలకుండా మగధను వశపరచుకున్నాడు. తర్వాత కాలంలో మహాపద్మనందుడి వలన రాణి సునందకు ఎనిమిదిమంది కొడుకులు కలిగారు. తండ్రితో కలిపి వీళ్ళని నవనందులని పిలిచేవారు.

ఇది ఇలా ఉండగా చాలాకాలం తర్వాత గృహ నిర్బంధంలో ఉన్న ప్రభువు మహానందుడికి జరిగిన మోసం తెలిసింది. వయసు మళ్ళిన సమయంలో మహాపద్మనందుడ్ని తనేమీ చేయలేకపోవచ్చు.

కానీ తన వంశీకుడే మగధ సింహాసనం ఎక్కాలని ఆయన కోరిక. రాజభక్తి, విశ్వాసం కలిగిన శూద్ర యువతి ముర అనే పరిచారిక ఆయనకు సపర్యలు చేసేది.

ఆమె యవ్వనం తొణికిసలాడే సౌందర్యవతి.

శూద్రకన్య అయినప్పటికీ రాజసం ఉట్టిపడే ముఖవర్చస్సు. వృద్ధరాజు తన కష్టసుఖాలను, ఆమెతో చెప్పుకొని చాలా బాధపడుతుండేవాడు.

“ఉగ్రసేనుడు ఇంత విశ్వాసఘాతకుడనుకోలేదు. కృతఘ్నుడు. నన్ను అన్ని విధాలా వంచించాడు. నా భార్యను లాగేసుకున్నాడు. రాజ్యాన్ని హస్తగతం చేసుకున్నాడు. నన్ను అసమర్ధుణ్ణి చేశాడు. నాకే శక్తి వుంటే తిరిగి నా వంశీకుడ్నే సింహాసనం ఎక్కించేవాణ్ణి. నేను ఇప్పుడేం చేయగలను...” అంటూ దుఃఖించాడు.

ఆయన బాధను అర్థం చేసుకొంది ముర. తను వీరపత్ని కావాలని కోరుకుంది. వృద్ధుడని చూడక మహానందుడ్ని గాంధర్వ వివాహం చేసుకొంది. ఆయనకు ఒక మగశిశువును కనిచ్చింది. చక్రవర్తి కాగల సకల శుభలక్షణ శోభితుడైన తన బిడ్డను చూసి మురిసిపోయాడు మహానందుడు. ఆ బాలుడికి చంద్రగుప్తుడు అని పేరు పెట్టాడు. అక్కడే ఉంటే తల్లీబిడ్డలను మహాపద్మనందుడు చంపేస్తాడని ఆయనకు తెలుసు.

ముర తన భార్య అని, మగధకు చంద్రగుప్తుడే వారసుడని ప్రకటిస్తూ లేఖ రాసి, రాజముద్రికవేసి తమ బిడ్డను మగధకు ప్రభువును చేసే లక్ష్య సాధనకు కృషి చేయమని బోధించి, లేఖనిచ్చి తల్లీబిడ్డల్ని బయటకు పంపించి వేసిన

తర్వాత తన మందిరానికి నిప్పంటించుకుని దేహం చాలించాడు మహారాజు. ఆస్థాన వైద్యులు ఆయుర్వేద విద్యని దురుపయోగపరిచిన కారణంగా ఒక దేశపు తలరాత పూర్తిగా మారిపోయింది.

✳ ✳ ✳ ✳

వాయువేగంతో అటవీ మార్గాన దూసుకుపోతుందా పవనాశ్వం. గిట్టల శబ్దం కొండగుట్టల వెంట ప్రతిధ్వనిస్తోంది. గుర్రం వేగం చూసి కకావికలై దూరదూరంగా పరుగులు తీస్తున్నాయి మృగాలు.

కళ్ళాలు బిగించి లాగి లాగి గుర్రం డొక్కలో తన్నుకున్నాడు రౌతు. అది మరింతవేగంగా దౌడు తీస్తోంది.

గుర్రంమీద పయనిస్తున్న వ్యక్తి సామాన్యుడు కాదు. రాజనీతిని ఔపాసన పట్టిన రాక్షసామాత్యుడు, మగధ సామ్రాజ్యానికి ప్రధానామాత్యుడు. రాజకీయ చదరంగంలో తలపండిన దిట్ట. అంతటి రాక్షసమంత్రే ఇప్పుడు ఆర్య చాణక్యుని కుటిలనీతికి బెంబేలెత్తి బాణం దెబ్బతిన్న పక్షిలా విలవిల్లాడుతున్నాడు.

ఔరా! ఏమి ఆ ఆర్య చాణక్యుని రాజనీతి. తను రాసిన అర్ధశాస్త్రసారాన్ని ప్రయోగాత్మకంగా నిరూపించాడు. న్యాయధర్మాల పరిరక్షణకై కుటిలనీతిని ఆశ్రయించినా తప్పులేదట... కపటి.. అతడి వద్ద ఉన్నది తనవద్ద లేనిదీ అదే... అందుకే తను పరాజయం అంచున నిలుచున్నాడు. అతను విజయానికి చేరువలో ఉన్నాడు.

చాణక్యశపథం నెరవేరే అంతిమ ఘట్టం సమీపించనుంది. మహాపద్మనందునికి ఇచ్చిన మాట నిలుపుకోలేని అసమర్థుడయ్యాడు తను. రాక్షసుడి కళ్ళ ముందు గతం మెదలుతోంది. రాణి సునంద మరణానంతరం ఆమె కొడుకులు నందుల్లో పెద్దవాడ్ని రాజును చేసి వనప్రస్థం స్వీకరించి, అక్కడి నుండి అడవికి వెళ్ళిపోయాడు ప్రభువు మహాపద్మనందుడు.

గతం ఏమి జరిగిందన్నది తన తండ్రిగారికి తెలుసు. ఆయన మరణంతో తను ఉన్నత విద్యాభ్యాసానికి తక్షశిలకు పోకుండా తిరిగివచ్చి అమాత్య పదవిలో తప్పక కొనసాగవలసి వచ్చింది.

తనమీద అపారనమ్మకం ప్రభువుకి. వనప్రస్థం స్వీకరించే ముందు సింహాసనం చేజారకుండానూ, తన కుమారుల్ని సదా పరిరక్షిస్తూ, మగధను

కాపాడు విధంగానూ తన వద్ద నుండి వాగ్దానం తీసుకున్నాడు మహాపద్మనందుడు. ఇప్పటికీ ఆ మాటలకి కట్టుబడే ఉన్నాడు తను. కానీ నందులే నాశనమైపోయారు.

ఒక వేటగాడు అడవి మృగాల్ని తరిమితరిమి చంపిన చందమున నందసోదరుల్ని వేటాడి వేటాడి క్రూరంగా వధించాడు చంద్రగుప్తుడు.

కుటిలుడు, అహంభావి, పుట్టుకతోనే నోటినిండా పళ్ళు, కృష్ణవర్ణంతో జన్మించిన చణకుడి కొడుకు ఈ చాణక్యుడు. తానేమైనా కపటి నాటక సూత్రధారి ఆ కృష్ణభగవానుడంతటివాడు అనుకుంటున్నాడా!

అంతటివాడు కాకపోవచ్చు. కానీ రాజకీయ చక్రం తిప్పి, చివరకు చంద్రగుప్తుని మగధ సింహాసనం ఎక్కించేందుకు మార్గం సుగమమొనర్చినాడు.

ఇది అసాధారణ విషయము.

ఆనాడు భోజనవేళ ధర్మశాలలో నందులు తనకు చేసిన పరాభవాన్ని గుర్తుంచుకొని ప్రతీకారంగా చంద్రగుప్తుడనే ఆయుధాన్ని తయారించి, నందుల్ని కడతేర్చి పగ సాధించుకున్నాడు గదా! అయిననూ తను ఆశవదులుకోలేదు. నంద సోదరులు గతించిననేమి? వారి తండ్రి మహాపద్మనందులవారు వనప్రస్థంలో బతికియే ఉన్నారు. ఆయన్ని రప్పించి మగధసింహాసనం ఎక్కించి, నా సమర్ధత నిరూపించుకొని చాణక్యుని కళ్ళు తెరిపించెద.

ఔరా! ఎంతటి చతురుడు చాణక్యుడు! ఎంతటి స్వాభిమాని, ఎంతటి అకుంఠిత దీక్ష! అతనికతడే సాటిగదా! మగధను జయించడంలో ఈ విజయం చాణక్యునిదా? చంద్రగుప్తునిదా? కాదు కాదు..

వార్ధక్యములో కూడ ఓ కొడుకును కని, తను చనిపోయి కూడా రాజద్రోహి మహాపద్మనందుడి మీద ప్రతీకారం తీర్చుకున్న నిజమైన మగధ ప్రభువు ఆ మహానందుడిది కదా ఈ విజయం. చంద్రగుప్తునివంటి మహావీరుని కని, మహానందుడ్ని వారసత్వం నిలిపి, రాజ్యానికి తెచ్చుటలో తన జీవితాన్నే అంకితం చేసినట్టి ఆ మహాసాధ్వి మురాదేవిని అభినందించవలె...

ఇప్పుడు సమస్య చంద్రగుప్తుడు కానేకాదు. రాక్షసుడా! చాణక్యుడా! రాజకీయ చదరంగంలో అధికులెవరో తేలవలసి ఉంది. చివరి ఘట్టం దగ్గరపడు తోంది. రెండునాళ్ళలో ఆ చంద్రగుప్తుడు పట్టాభిషేక మహోత్సవము. ఆ ఏర్పాట్లలో మునిగివున్నాడు చాణక్యుడు.

ఇదియే తగు సమయము. ఈ సందర్భమును అనుకూలముగా మలుచుకొని ఆ చాణక్యుని చావుదెబ్బ కొట్టవలె. మాయోపాయమున చంద్రగుప్తుని అంతమొందించవలె. చంద్రగుప్తుడు లేనిలో చాణక్యుని ఆట కట్టినటులే అవుతుంది. చంద్రగుప్తుని తుదముట్టించుటయే సమస్యకు సరియైన పరిష్కారము.

అశ్వం వేగంగా పరుగులు పెడుతున్నది. అంతకన్నా వేగముగా రాక్షస మంత్రిని ఆలోచనలు చుట్టుముడుతున్నాయి. శోణనదీతీరము వరకూ ప్రయాణము.

విశ్రాంతికి సమయము లేదు.

ఔరా! ఏమది? ఏమా అహంకారము? కుటిలనీతిలో తనను మించిన వారు లేరనియా ఆ మిడిసిపాటు? శత్రువుల నుంచి కీలకమగు సమాచారము బబట్టుటకు కొందరు స్త్రీలను ప్రయోగించవచ్చుని చెప్పి, ప్రయోగాత్మకంగా నిరూపించినందులకా ఆ అహంభావికి అంతటి గర్వము. సిగ్గు, సిగ్గు... ఇప్పుడూ అదే కుటిలనీతిని ప్రయోగించెద... చాణక్యుడంతటి వాడినే చావుదెబ్బ కొట్టి రాక్షసామాత్యునికి సాటి లేరనిపించుకొనెద.

ముల్లును ముల్లుతోనే తీయవలె. పరిస్థితులు మారినచో మారణాస్త్రాన్ని ప్రయోగింపనెంచి ఆరుమాసముల కిందటే ఒక ఏర్పాటు చేశాడు. ఆ అస్త్రాన్ని తయారుచేయుచున్నవాడు జీవసిద్ధి. ఆ అస్త్రం... విషకన్య.

విషకన్య... హాహాహా... చాణక్యుడి ఊహకు అందని నాగాస్త్రం. ఆనందాన్నంతా అనుభవిస్తున్నట్టు పెద్ద పెట్టున నవ్వుకొంటున్నాడు రాక్షసమంత్రి.

రాక్షసమంత్రికి ఒక ప్రియురాలు ఉంది. అతడినే వలచి, నమ్ముకొని అతడి కోసమే ఉండిపోయిన వేశ్యాంగన. ఆమె పేరు కలభాషిణి.

రాక్షసుని వలన ఆమెకు ఒక కొడుకు, ఇద్దరు కుమార్తెలు కలిగారు. పెద్దకూతురి పేరు మోహనాంగి. రెండో కూతురు పేరు కనగాంగి. వారిలో మోహనాంగి గొప్ప సౌందర్యవతి. పదహారు వసంతాలు నిండిన కన్య.

అప్పటికే ఒక అందగత్తెను ధనంతో కాని, ఆమెను విషకన్యగా మార్పించాలనే పథకరచనలో ఉన్నాడు రాక్షస మంత్రి. తన మనోహరి కలభాషిణితో ముచ్చటిస్తుండగా ఆ సంభాషణ ఆలకించింది, పెద్ద కుమార్తె మోహనాంగి. తండ్రి తరపున చాణక్యుని మీద ప్రతీకారం తీర్చి, ఆ విధముగా

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Vaseekarana+Yagnam](http://kinige.com/book/Vaseekarana+Yagnam)**

* * *